# నా కథ

ముద్దగడ సూర్యప్రకాష్‌రావు



"ఈ కథ నేను వ్రాసిందే. సందేహంలేదు.

ఎనిమిది సంవత్సరాల క్రితం కాలేజి మేగజైన్ కోసం వ్రాసిన కథను నా కథలో కొన్ని సంఘటనలు, పేర్లుమార్చి కాపీ కొట్టాడీ రచయిత ఎవరో. ఇప్పుడు మరో కాలేజి మేగజైన్‌లో అచ్చుఅయింది రచన శర్మ' ఎవరీశర్మ? ఏమాకథ నాకథ? దేశం కోసం"ను నా అనుమతి లేకుండా కాపీకొట్టి, సంఘటనల్ని మాత్రం మార్చాడు. నా కథలోని చివర ట్రాజిడీని కామిడీగ మార్చి హీరోయిన్‌ని చివరకు హీరో పాదాలమీద వ్రాలుతుంది అని ముగించాడ కథను. దీని సంగతి ఏమిటో తేల్చుకోవాలి కాలింగ్‌బెల్ కొట్టి ప్యూనును పిలిచాను.

"రామారావును పిలువ్.

రామారావు వినయంగా నిలబడ్డాడు మనిషి కొంచెం బెదురు కనిపిస్తూంది. ఆఫీసు వర్కింగ అవర్సులో సినిమావుస్తకాలు మేగజైన్సు చదవ కూడదని తెలిసినా, దొంగతనంగా చదువుతూ ఆనాశకు ఆఫీసరుకు దొరికిపోయాన అన్నభయం... ఛార్జిషీటు ఇవ్వడంగాని .. వార్నింగు ఇవ్వడంగాని జరుగుతుందేమో అన్న పిరికితనం అతనిలో కొట్టవచ్చినట్లు కన్పిస్తూంది. అతను నిలబడ్డ తీరు చూస్తుంటె జాలివేస్తుంది, కాని... ఇలాంటి వాళ్లను అంత తేలిగ్గా వదిలిపెడ్తే, ఆఫీసులో డిసిప్లైన్ చెడిపోతుంది

"మిస్టర్ రామారావు...నీకు ఆఫీసు రూల్సు రెగ్యులేషన్సు పూర్తిగా తెలుసు అనుకుంటాను" గొంతు సీరియస్‌గా ఉంది

తెలుసుసార్"గొంతులో ఏదో అడ్డుపడ్డట్టు వచ్చిందతని గొంతు నుండి ఆఫీసులో ఈ పుస్తకం ఎందుకు చదువుతున్నావు? నీమీద డిసిప్లైనరీ ఏక్షన్ తీసుకోవలసి వుంటుంది.

'తప్పయిపోయిందిసార్.. క్షమించండి ఇంకెప్పుడూ అలాచేయను" నిజం చెప్తే ఆఫీసరుకొంత వరకు క్షమిస్తారేమోననుకున్నాడు. సరే ఇంకెప్పుడూ అలాపుస్తకాలు ఆఫీసులో చదవకు. ఊc ఇది చాలా పాత పుస్తకంలా వుంది నీ కెలా దొరికింది'

ఆఫీసరు ముఖంలో కొంత ప్రసన్నత చూసి రామారావుకు కొంత ధైర్యం వచ్చింది. శర్మ అని మా ఫ్రెండ్ దగ్గర తీసుకున్నానండి వాడీ మధ్యే హైదరాబాదునుండి ట్రాన్స్‌ఫరయి వచ్చాడు వాడి కథ ఈ పత్రికలో పడ్డది సార్'

యూ ప్లీజ్ గివ్‌మీ అడ్రస్ ఆఫ్ దట్ శర్మా ఐ వాంట్ టు మీట్ హిమ్

శర్మ అడ్రసు తీసుకొని రామారావుని వెళ్ళిపొమ్మన్నాను. పనిష్మెంటు తప్పదనుకున్న రామారావు తనను ఇంత సులభంగా వదలిపెడ్తున్నందుకు ఆఫీసరుకు మనసులోవందన, పైకి ఒకటి నమస్కారాలు చేసి బయటపడ్డాడు

రామారావు సైలెంటా ఈ పేళతో వదలిపోతుందని అనుకొన్న సాటిగుమాస్తాలు నవ్వు ముఖంతో పైకివస్తున్న రామారావును చూసి ఆశ్చర్యపోయారు. డిసిప్లైన్ విషయంలో స్ట్రిక్ట్‌గా ఉండే ఆఫీసరు ఇంత జరిగినా... రామారావును మాములుగా వదిలిపెట్టడం అందరికీ ఆశ్చర్యంగనే ఉంది.

ఆఫీసు అయిన వెంటనే శర్మఅడ్రసుకు కారువేసుకొని బయలుదేరాను అఫలానావీధి చాలపెద్దది ఇంత పెద్దవీధిలో దొరుసంబరు లేని శర్మయిల్లు కనుక్కోవడం చాలా కష్టమే, కారును రోడ్డుప్రక్క పార్కు చేసి నడుచుకుంటు బయలు దేరాను. ఒక యింటి ముందు ఎవరో అమ్మాయి అంతకుముందేఎప్పుడో చూసినట్లేఉంది. ఎదురుగ వచ్చి "నమస్కారం అండీ బావగారూ" అంది ఈ మరదలెవర్రా? అని అటు చూసేసరికి పోలికకొంచెం దొరికింది. "ఛాయా!' నా మరదలు, నా భార్యకు కజిన్ సిస్టర్.

"ఏవమ్మా ఇక్కడున్నావు... ఎప్పుడు రాక" నవ్వుతూ అడిగాను.

లోపలకురండి అన్ని విషయాలు వివరంగా చెబుతాను అంది. లోపల కుర్చీవేసి కూర్చోబెట్టింది, లోపల్నుంచి రెండేళ్ళ అమ్మాయిని తీసుకొని వచ్చి... "పెదనాన్నగార్కి నమస్కారం చెయ్యమ్మా" అంది చాలా ముద్దుగా ఉంది పాప. ఆ పాపను వళ్లోకి తీసుకున్నాను.

'ఇప్పుడే వస్తాను కూర్చుండి బావగారు" అని లోపలకు వెళ్ళింది.

'నీ పేరేంటమ్మా" పాపను అడిగాను.

"లక్ష్మి" అంది ముద్దుగా. పాపపోలిక అంతా ఛాయదే.

ఛాయ చాలామారిపోయింది. నా పెళ్ళిలో ఆమెను చూశాను చాల అల్లరి పిల్ల. పెళ్ళిలో స్నానాలదగ్గర నా బుగ్గనిండా, వీపునిండా మసి పులిమేసి పారిపోయింది. పీటలమీద కూర్చున్న నా మెడలో పుచ్చువంకాయలు ఉల్లిపాయలు, మిరపకాయల దండ గుచ్చివేసింది నేను ఆ దండను తిరిగి వాళ్ళక్క మెడలోనే వేశానప్పుడు కోండి

అప్పుడు పదమూడేళ్లలోనే ఉంది, ఎవరో

